www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 2 మే 2024 | 8 పేజీలు



వైఎస్ఆర్



అన్నమయ్య



బద్వేల్ బహిరంగసభలో మాట్లాడుతున్న వైఎస్. షర్మిల

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

ప్రజాశక్తి-కాశినాయన/బద్వేలు/గోపవరం

ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. బుధవారం వైఎస్ఆర్ జిల్లా బద్వేలు నియోజవకర్గంలోని కాశినాయన మండలం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కలసపాడు, పోరుమామిళ్ల, బి.కోడూరు, బద్వేలు, అట్లూరు మండలాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో షర్మిల మాట్లాడుతూ తనను కడప ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో మంత్రిని అవుతానని, ప్రత్యేక హోదా సాధిస్తాని, ఒక్కసారి నన్ను ఆశీర్వదించి నాకు ఓటేసి గెలిపిస్తే మీ సేవకురాలిగా పని చేస్తానని తెలిపారు. రాష్ట్రం ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి ఇబ్బందుల్లో ఉందో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. నేడు రాష్ట్రంలో అప్పు లేని రైతు లేడని, పంట నష్ట పరిహారం అని మోసం చేశాడని తెలిపారు. బద్వేలు ఎమ్మెల్యే రబ్బర్ స్టాంప్ అంట, ఇక్కడ రాజ్యమంతా ఎమ్మెల్సీదేనంట అని అన్నారు. కొండలు, గుట్టలు అన్ని దోచేస్తున్నారని విమర్శించారు. బద్వేల్‌కు రూ.500 కోట్లు ఇస్తామని జగన్ చెప్పారని, ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. సోమశిల ఎత్తిపోతల పథకం ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరిస్తామని చెప్పారని గుర్తుచేశారు. ఇప్పటికీ ఒక్క చుక్క నీరివ్వలేదన్నారు. బ్రహ్మంసాగర్ ద్వారా తాగునీటి సమస్య లేకుండా చూస్తామన్నారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని వీళ్ల మనకు అవసరమా అని పేర్కొన్నారు కడప ఎంపీగా అనాడు వైఎస్ఆర్, వైఎస్ వివేకా గెలిచారు. ఇప్పుడు వైఎస్ఆర్ బిడ్డ కడప ఎంపీగా పోటీకి దిగిందన్నారు. వైఎస్ వివేకాను హత్య చేయించిన వ్యక్తి అవినాష్‌రెడ్డి. హత్య జరిగిన సమయంలో మాకు ఈ విషయం తెలియదన్నారు. సిబిఐ ఆధారాలు చూపించిన తర్వాత నమ్మాల్సి వచ్చిందని తెలిపారు. అన్ని ఆధారాలు అవినాష్‌రెడ్డి హత్య చేశాడని చెబుతున్నాయన్నారు. అవినాష్‌రెడ్డి అరెస్టు కాకుండా కర్ఫ్యూ సృష్టించారని, సిబిఐకి సహకరించకుండా అవినాష్‌రెడ్డిని అరెస్టు కాకుండా చూశారని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి రాష్ట్రం ఏమి అభివృద్ధి చెందిందో చంద్రబాబు, జగన్ చూపించాలని డిమాండ్ చేశారు. ఇద్దరు ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రంలో రాజధాని ఎంతవరకు అభివృద్ధి చేశారో ఒక్కసారి ఆలోచించాలని పేర్కొన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో పది సంవత్సరాలు పరిపాలన సాగించిన నరేంద్ర మోడీ దేశ

2లో



ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

ఐక్య పోరాటాలే ఏకైక మార్గం

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

కడప నగరంలో మేడే ర్యాలీ

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ విమర్శించారు. బుధవారం మేడే సందర్భంగా నగరంలో కార్పొరేషన్ కార్యాలయ సమీపం నుంచి ర్యాలీ నిర్వహించారు. నాయకులు, కార్మికులు ఎర్రజెండాను చేతబూని ర్యాలీలో కొనసాగారు. ర్యాలీ కోటిరెడ్డి సర్కిల్, ఎన్‌టిఆర్ సర్కిల్, ఏడు రోడ్లు కూడలి మీదుగా పాతబస్టాండ్‌లోని సిఐటియు కార్యాలయం వరకు సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. సభకు అంగన్‌వాడీ యూనియన్ నగర కోశాధికారి అంజనీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మికుల రక్తదర్పణంతో మేడే ఏర్పాటైందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను 4 లేబర్‌కోడ్స్‌గా కుదించారని చెప్పారు. పార్లమెంట్‌లో మోజువాణి ఓటుతో ఆమోదించారని తెలిపారు. యాజమాన్యాలకు అనుకూ లముగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కరోనా కాలంలో మున్సిపల్, స్కీం వర్కర్లు ప్రజల ప్రాణాలే ముఖ్యంగా పని చేశారని పేర్కొన్నారు. జిల్లాలో ఐదు లక్షల మంది కార్మికులు ఉన్నారని చెప్పారు. అంగన్‌వాడీలు 42 రోజుల పాటు సమ్మెచేడం చారిత్రాత్మకమని తెలిపారు. మున్సిపల్ కార్మికులు సమ్మె చేసి కొన్ని హక్కులు సాధించుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్మికుల హక్కులు ఎవరు కాపాడుతారో వారికి ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మేడేకి ఎన్నో ఆటకాలు సృష్టిచినా కార్మికులు ఐక్యంగా ఉండడంతో ర్యాలీ చేసుకున్నామని పేర్కొన్నారు. కార్మికులను రెగ్యులర్ చేస్తామన్న సిఎం జగన్ మోసం చేశారని విమర్శించారు. ఎన్‌డిఎ కూటమి, వైసిపి దొందూదొందే అని తెలిపారు. కార్మికులు ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించుకుంటాం అనే విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని చెప్పారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులు రామమోహన్, కోశాధికారి అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిదేవి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐ.ఎన్.సుబ్బమ్మ, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర అధ్యక్షులు

2లో

పోలింగ్ నిర్వహణపై సూక్ష్మ దృష్టి

- వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప

ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సూక్ష్మ దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్‌రామరాజు ఎన్నికల సూక్ష్మ పరిశీలకులకు సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ సభాభవన్‌లో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ విధుల్లో పాల్గొనే మైక్రో అబ్జర్వర్లకు జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ అధ్యక్షతన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్‌తో పాటు ఎన్నికల సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు, భానుదాస్ పాలవె, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా సూక్ష్మ దృష్టితో నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల పరిశీలకులుగా. కునాల్ సిల్కు, భానుదాస్ పాలవెలను నియమించిందన్నారు. సూక్ష్మ పరిశీలకులు కేంద్ర ఎన్నికల మార్గ దర్శకాలను అనుసరించి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బ్యాంకింగ్, ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే సూక్ష్మ పరిశీలకులుగా నియమించారని చెప్పారు. స్థానిక ప్రజలు, రాజకీయ

2లో




శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్‌రామరాజు

నేడు చంద్రబాబు రాక

- కడప, రాయచోటిలో ప్రచారం

ప్రజాశక్తి - రాయచోటి

2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో గురువారం పర్యటించనున్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో పట్టణంలోని రాజధాని కళ్యాణ్ మండపం వద్ద హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. అక్కడ నుండి చిత్తూర్ రోడ్డు మార్గాన చెక్ పోస్ట్ మీదుగా బంగ్లా (నేతాజీ సర్కిల్) వద్ద సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు. సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లాలోని పలువురు



టిడిపి నాయకులు హాజరుకానున్నారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని, నేతాజీ సర్కిల్ బహిరంగ సభ ప్రాంతాలలో ఏర్పాట్లను టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు.

వాడవాడలా మేడే సంబరాలు 3లో

హ్యాట్రిక్ వీరులు 4, 5లో

ఐక్య పోరాటాలే ..

(మొదటిపేజీ తరువాయి) సుంకర రవి మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే అది ఒక్క సిఐటియుతోనే సాధ్యమని పేర్కొన్నారు. కార్మికులకు అండగా ఎర్రజెండా ఉంటుందని తెలిపారు. సమ్మె సందర్భంగా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు, ప్రభుత్వం వచ్చిన్నానికి ప్రయత్నించడం దుర్గామని చెప్పారు. ఇటీవల కాలంలో కార్మిలపై ఒత్తిడి అధికమైందన్నారు. సిఐటియు అండగా ఉండడంతో కొంతవరకు న్యాయం చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే..

(మొదటిపేజీ తరువాయి) ప్రజలను 10 నయవంచనాలకు గురిచే శారన్నారు. వాటిలో ముఖ్యంగా నల్లధనం వెలికితీసి దేశ ప్రజలకు అందిస్తానని మోసం చేశారని తెలిపారు. నిరుద్యోగ యువతను కూడా నిలువునా మోసం చేశారని, కోటి ఉద్యోగాలు కల్పిస్తానని మాట ఇచ్చి లక్షల్లో కూడా ఉద్యోగాలు కల్పించలేదన్నారు. దేశంలో మహిళలకు రక్షణ కూడా కరువైందని తెలిపారు. రిజర్వేషన్లు తొలగిస్తానని చెబుతున్నారన్నారు. అవసరమైతే రాజ్యాంగాన్ని కూడా మార్చేస్తామని చెబుతున్నారని చెప్పారు. స్వామినాథన్ కమిటీని విస్మరించారని, దేశంలో 15 శాతం ఉన్న మైనార్టీలకు కేంద్ర క్యాబినెట్లో ఒక్క మంత్రి వర్గం కూడా లేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. వైసిపి, టిడిపిలు బిజెపికి కొమ్ము కాస్తున్నారని, ప్రజలు వివేకంతో కాంగ్రెసుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ వైసిపి పరిపాలన అంతా బిజెపికి అడుగులకు మడుగులు ఎత్తుతుందన్నారు. రాష్ట్రంలో భూకబ్జాలు మరింత ఎక్కువయ్యాయని, ఒక చేత్తో వంద రూపాయలు ఇచ్చి మరో చేత వెయ్యి రూపాయలు దోచుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, కాంగ్రెస్ బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.డి.విజయజ్యోతి, సిపిఎం వైఎస్ఆర్ జిల్లా కమిటీ సభ్యులు భైరవ ప్రసాద్ పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణపై..

(మొదటిపేజీ తరువాయి) నేతల పరిచయాలు, సంబంధాలు, ప్రమేయం లేకుండా పోలింగ్ నిర్వహణను సూక్ష్మ దృష్టితో పరిశీలించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి మైక్రో అబ్జర్వర్లకు డ్యూటీల కేటాయింపు, ఏ పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించాలనే వివరాలను పోలింగ్ తేదీకి ముందుగా తెలియస్తామని చెప్పారు. మైక్రో అబ్జర్వర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా వసతి సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. శిక్షణలో తెలుసుకున్న విషయాలను పాటిస్తూ ఎన్నికల విధి నిర్వహణలో ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ చిత్తశుద్ధితో, భాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు, భానుదాస్ పాలవె తాము పరిశీలించిన పలు పోలింగ్ స్టేషన్లలో ఈసీఐ నిబంధనల మేరకు అన్ని రకాల కనీస సదుపాయాలు సక్రమంగా సమకూర్చామని చెప్పారు. పోలింగ్ రోజున విధులకు హాజరయ్యే మైక్రో అబ్జర్వర్లు నిర్భయంగా ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా సమర్థవంతంగా విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధులకు జహాజరమయ్యే లోపు పోలింగ్ స్టేషన్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు సంబందించిన అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో ఆవాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్స్ విభాగం నోడల్ అధికారి సురేష్ రెడ్డి, జిల్లా మాస్టర్ ట్రైనర్ జోయల్ విజయ్ కుమార్, మైక్రో అబ్జర్వర్లుగా ఎన్నికల విధులకు హాజరయ్యే పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలోనే దళితులకు న్యాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

వైసిపి ప్రభుత్వంలోనే దళితులకు న్యాయం జరిగిందని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు. నగరంలోని వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన అనేక పథకాలు బడుగు బలహీన వర్గాల పురోభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందించాయన్నారు. ముఖ్యమంత్రి అన్ని వర్గాల మేలునుకోరుతూ ముందుకు వెళ్తుందని చెప్పారు. పాలనలో అనేక అడ్డంకులు ఎదురైనప్పటికీ తాను రూపొందించిన నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరేలా చూశారని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళుతున్నారని తెలిపారు. సమగ్రాభివృద్ధి కృషి చేస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్ బాషను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో దళిత ఐక్యవేదిక నాయకులు స్వామినాథం, ఓబులేసు, సుబ్బయ్య పాల్గొన్నారు.

మైనార్టీల ద్రోహి చంద్రబాబు

- నూర్‌బాష్ దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్

ప్రజాశక్తి-కడప సిటీ

టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు బిసి, మైనార్టీల ద్రోహి అని దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ ఓ.రసూల్ విమర్శించారు. బుధవారం నగరంలోని దూదేకుల భవన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ వైఎస్. జగన్ నూర్ బాష్ దూదేకులు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు రాజ్యాధికారం కల్పించారన్నారు. బీసీలలో 56 కులాలకు కార్పొరేషన్లకు 56 చైర్మలను 672 డైరెక్టర్లను ఏర్పాటు చేశారని తెలిపారు. రాజ్యసభ పదవులలో బిసిలకు ఎక్కువ స్థానాలు కల్పించారన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఐదుగురికి ఉప ముఖ్య మంత్రులను చేసిన ఘనత వహించారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకొని కత్తి,సుత్తి, కత్తెర ఇచ్చి చేతులు దులుపుకుని, బిసిలు జడ్జిలుగా పనికిరారని అన్నారని తెలిపారు. మైనారిటీ మంత్రి శాఖను ఒసి అయిన పల్లె రఘునాథ రెడ్డికి అప్పగించిన మైనారిటీలను అవమానించారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఎస్‌సి, బిసి, ఎస్‌టి, మైనార్టీలు వైస్ జగన్‌కు అండగా నిలిచి మళ్లీ సిఎంను చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా, జిల్లా అధ్యక్షులు పగిదాల పెద్దన, నాగూరు, కుళాయిప్ప, మహబూబ్ బాషా, వక్స్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్ సుభాన్, అబ్దుల్లా, మహిళా అధ్యక్షులు రజియా బేగం, రెడ్డయ్య, దస్తగిరి, ఖాదర్‌వలి, రహీమ్, అబుబాకర్ పాల్గొన్నారు



మాట్లాడుతున్న రసూల్

కె.ఎస్.హెచ్ ఆస్పత్రిలో అరుదైన వైద్యం

- మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సిండ్రోమ్ శిశువుకు పునర్జన్మ

- ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ కె.సద్దాం హుస్సేన్

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని బాలాజీ నగర్‌లో ఉన్న కె.ఎస్.హెచ్ పురిటి, చిన్న పిల్లల హాస్పిటల్‌లో మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సింద్రోమ్ (ఎంఒడిఎస్)తో ఉన్న పురిటి బిడ్డకు వైద్యులు పునర్జీవం పోశారు. వివాహమైన 15 సంవత్సరాలకు లేక లేక ఆడపిల్ల జన్మించిందని సంతోషించే లోపే శిశువు అవయవాలు పనిచేయడం లేదని తెలియడంతో ఆ దంపతులు విలవిలలాడిపోయారు. చికిత్స అనంతరం నవజాత శిశువు ఆరోగ్యంగా ఉండడంతో వారి సంతోషానికి అవధులు లేవు. మైదుకూరుకు చెందిన శిశు తల్లిదండ్రులు రామకృష్ణ, రోజా, వైద్యులు డాక్టర్ కె.సుమియతో కలిసి ప్రముఖ పురిటి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.హుస్సేన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ, రోజా దంపతులకు జన్మించిన ఆడ శిశువుకు అవయవాలు సక్రమంగా పనిచేయడం లేదని వైద్యులు తెలిపారన్నారు. ఏ హాస్పిటల్‌కు వెళ్లినా వైద్యులు గ్యారెంటీ ఇవ్వలేమని వారికి చెప్పారన్నారు. ఏం చేయాలో పాలుపోని వారు కె.ఎస్.హెచ్ హాస్పిటల్‌కు రెండవ రోజే వచ్చారన్నారు. శిశువుకు ఆక్సిజన్ సక్రమంగా అందకపోవడంతో పాటు, ఫిట్స్ వస్తున్నట్లు గమనించామన్నారు. అలాగే కిడ్నీలు పాడై, ఊపిరితిత్తుల నుంచి రక్తం కారుతున్నట్లు గుర్తించామన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఈ వ్యాధిని మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సింద్రోమ్ అని అంటారని తెలుపమన్నారు. వెంటిలేటర్ పై 14 రోజులు, హెచ్ఎఫ్ఓవి పై 3 రోజులు, కన్వెన్షనల్ వెంటిలేటర్ పై 11 రోజులు ఉంచామన్నారు. వారు ఆస్పత్రికి వచ్చినప్పుడు శిశువు కేవలం 1200 గ్రాములు మాత్రమే బరువు ఉందన్నారు. అదనంగా 650 గ్రాములు బరువు పెరిగి ప్రస్తుతం 1850 గ్రాముల బరువు ఉందన్నారు. శిశువు ఆరోగ్యంగా ఉందని,కళ్ళు తెరిచి చూడడం, తల్లి పాలు తాగడం కూడా చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం డాక్టర్ కె.సుమియ మాట్లాడుతూ ప్రజలు పురిటి బిడ్డలు, చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి వ్యాధికైనా నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. కె.ఎస్.హెచ్ హాస్పిటల్‌లో అత్యాధునిక వసతి సౌకర్యాలు, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, ఎన్ఐసియు, పిఐసియు సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. రాయలసీమ ప్రాంతం ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రోజా, రామకృష్ణ దంపతులు డాక్టర్ హుస్సేన్, డాక్టర్ సుమియలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో కె. ఎస్.హెచ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సద్దాం హుస్సేన్

కేజీ సెట్ 2కె24 విజయవంతం

ప్రజాశక్తి - కడప అర్బన్

కెఎస్ఆర్ఎం, కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు నిర్వహించిన కేజీ సెట్ 2కే 24 మొదటి రోజు బుధవారం ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో పరీక్ష నిర్వహించారు. రాయలసీమలోని వివిధ జిల్లాల నుంచి దాదాపు 1130 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి తెలిపారు. ఇంకా ఎవరైనా కెజిసెట్ 2కె 24కు రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు వారు స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా ఎగ్జామ్‌కు రావచ్చునని సెట్ కన్వీనర్ టి. కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలలో కల్పించిన వసతులు, వనరుల పట్ల తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. విద్యార్థులు అధిక సంఖ్యలో కళాశాలను సందర్శించి ఎగ్జామ్ రాయడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) , హర్షాన్ని తెలియజేస్తూ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ట్రేజరర్ కందుల రాజేశ్వరమ్మ, వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి. నాగేశ్వర ప్రసాద్, కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.వి రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ విభాగ సీనియర్ ఆఫీసర్ ఆర్. నాగరాజు, కేజి సెట్ కన్వీనర్, డీన్ ఆఫ్ అడ్మిషన్స్ టి. కిషోర్ కుమార్, నిర్వాహక సిబ్బంది, వివిధ విభాగాదిపతులు, టెక్నికల్ స్టాఫ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ సమ్మర్ కోచింగ్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కడప మున్సిపల్ స్టేడియంలోని గల క్రికెట్ నెట్స్‌లో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం అయింది. ప్రారంభ రోజు క్రికెట్ కోచింగ్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. 200 మంది క్రికెట్ క్రీడాకారులు సమ్మర్ కోచింగ్ క్యాంపులో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథిగా ఎసిఎ సౌత్ జోన్ గేమ్ డెవలప్మెంట్ మేనేజర్ ఎస్. ఖాజా మైనుద్దీన్, ఎసిఎ ట్రైలర్ జె. ఆనంద్ కుమార్ హాజరై క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోచింగ్ క్యాంపులో ఇచ్చే మెలకువలను గుర్తుంచుకొని సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎసిఎ కోచ్ మహమ్మద్ ఇలియాస్, ఎస్. అబూబకర్, సిద్దిక్, అన్వర్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతున్న ఖాజామైనుద్దీన్

ఉపాధి కూలీలకు నీడ కల్పించాలి

ప్రజాశక్తి-కలసపాడు

ఉపాధి పనులు చేస్తున్న తమకు వేసవిలో ఎండలు తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నామని, కనీసం నీడ కల్పించాలని కూలీలు కోరుతున్నారు. ఉదయం 7 గంటల నుంచే ఎండ వేడిమిక తట్టుకోలేక 9 గంటలకే ఇంటిముఖం పడుతున్నామని తెలిపారు. కనీసం నాలుగు గంటలు కూడా పనిచేయలేని స్థితిలో ఉన్నామని వాపోయారు. ఎక్కడ వడదెబ్బ తగులుతుందోనని ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పెండ్లిమర్రి పంచాయతీలో 220 మంది కూలీలు పనులు చేస్తున్నారు. వారికి ప్రభుత్వం ఎలాంటి కనీస వసతులు కల్పించలేదు. కనీసం వేసవిలో రావాల్సిన అలవెన్సులు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస వసతులు కల్పించాలని కోరుతున్నారు.

2వ విడత ర్యాండమైజేషన్ పూర్తి

ప్రజాశక్తి - కడప

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని కేటాయించే 2వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సజావుగా పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాలులో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సార్వత్రిక ఎన్నికలు - 2024లో భాగంగా ఇవిఎంలు, వివిప్యాట్స్ 2వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. సమావేశంలో అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులు, అభ్యర్థులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులకు సహకరించాలి

ప్రజాశక్తి-చెన్నూరు

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా వేదికకు మద్దతు తెలిపే వారి గెలుపునకు సహకరించాలని వైఎస్. సునీత కోరారు. బుధవారం కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పొట్టిపాడు చంద్రశేఖర్ రెడ్డిని చెన్నూరులోని ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రాష్ట్ర జిల్లా రాజకీయాలపై చర్చించారు. కమలాపురం అసెంబ్లీకి గాలి చంద్ర, కడప పార్లమెంటుకు వైఎస్ షర్మిల పోటీ చేస్తున్నారని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గురువారం నుంచి వై. ఎస్. షర్మిల కడప జిల్లాలో పర్యటించనున్నారని పర్యటనలో పాల్గొని వారి విజయాన్ని కృషి చేయాలని అను కోరారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు సందాని బాషా పాల్గొన్నారు

కూటమితోనే ప్రజా పాలన

కడప అర్బన్ : కూటమితోనే ప్రజా పాలన అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస రెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి అన్నారు. బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించి అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు. తాజాగా విడుదల చేసి ప్రజా మ్యానిఫెస్టోపై వివరించారు. ప్రజాగళం సమావేశం ఏడు రోడ్ల కూడలి వద్ద ఉంటుందని తెలిపారు. కూటమి కార్యకర్తలు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల్లో మాధవి ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో దుర్గాప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, హిందూపురం ఎంపీ నిమ్మల కృష్ణప్ప, కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కత్తి రవీంద్ర కడప నగర కోశాధికారి వెంకట రమణయ్య, జనసేన నాయకులు తుంగ రమణయ్య, కాపు సంఘ నాయకులు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి, ఏసుదాసు, బలిజ సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, రెడ్డిపల్లి మహేష్ బాబు, కాపు సేన అధ్యక్షులు జివి రమణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడలా మేడే సంబరాలు



రాయచోటి : మేడే ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని కార్మికులు, శ్రామికులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. వామపక్షాలు, వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వాడవాడలా అరుణ పతాకం రెపరెపలాడింది. పట్టణాలు, మండలాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికులు ఎర్రజెండాలు చేతపట్టి ఎక్కడికక్కడ దండుగా కదిలారు. ప్రదర్శనలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలపై నిప్పులు చెరిగారు.

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ప్రతినభూని భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాదుల ఉచ్చు నుంచి దేశాన్ని కాపాడుకోవాలని అందుకు ఈ నెల 13 న జరుగుతున్న ఎన్నికలు నాంది కావాలని సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేసి అనంతరం ర్యాలీగా ఏర్పడి ప్రభుత్వా సుపత్రి వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. సిఐటి యు మండల ప్రధాన కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభు త్వం తుంగలో తొక్కి కేవలం నాలుగు లేబర్ కోడ్ లను తీసు కురావడం బాధాకరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగానే మిత వాద శక్తులు, మతోన్మాదులు చెల రేగిపోవడంతో నిరు ద్యోగం, పేదరికం, దారిద్ర్యంతాండవిస్తుందని అన్నారు. భారతదేశంలో గత పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా కార్పోరేట్ సంస్థలకు తాకట్టు పెట్టి ప్రజాస్వామ్య హక్కులు ఖూనీ చేయబడుతున్నాయని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కోట్లాదిమంది పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అయినా ఉక్కు ఫ్యాక్టరీని తెగ నమ్మేందుకు లేదా నిర్ధాక్షణ్యంగా మూసివేసేందుకు కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ఐసిడియస్, విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్, బస్టాండ్‌లో ఆరు చోట్ల మే డే జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి డి. భాగ్యలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు చెన్నయ్య, రాంబాబు, బంగారుపాప, ఖాజాభి, విజయమ్మ, నాగమణి, అరుణ, సుమలత, మాధవయ్య, రెడ్డెయ్య, యుటి యఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జబీర్, కెవిపియాస్ వెంకటయ్య, అంగన్వాడీ, ఆశా, మున్సిపల్ విద్యుత్, గ్రామ పంచాయతీ, గ్రీనంబాసిడర్స్, విఆర్ఎలు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** మేడేను పురస్కరించుకొని యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగుళూరు నగర మహాదేవపుర బిబిఎంపిలో పనిచేస్తున్న 150 సిబ్బందికి దుప్పట్లు,దిండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా తగాది రాజశేఖర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం కార్మికులు చేస్తున్న సేవలు అమోఘమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్.పిల్లప్ప, బిబిఎంపి కాంట్రాక్టర్ జనరల్ సెక్రటరీ బిన్ ప్రకాష్, సి.దేవరాజ్, ఎస్.మంజునాథ్, యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ పాల్గొన్నారు.**రాజంపేట అర్బన్ :** రాజంపేట టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహి ంచారు. టూ వీలర్ మెకానిక్ అసోసి యేషన్ జెండాలను బైక్‌లకు కట్టుకొని రాజంపేట, నందలూరు, పుల్లంపేట మండలాలకు చెందిన మెకానిక్‌లు భారీగా ఆర్ఎస్ రోడ్డు మీదుగా ఆర్‌డిఒ కార్యాలయం వరకు ఈ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో రాజంపేట టూవీలర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కే.సుభాన్, అధ్యక్షులు కె.రామ్మోహన్, కార్యదర్శి ఎస్.అబ్దుల్ గపూర్, కోశాధికారి ఏ.హరినాథ్, సీనియర్ నాయకులు ఎస్.రఫీ, నెల్లూరు భాష, జిలాని, సుబ్బరాజు, నజీర్, నందలూరు మండలం నుంచి అలీ, బాషా, పుల్లంపేట మండలం నుంచి అజిద్‌వల్లి పాల్గొన్నారు .**రాజంపేట అర్బన్ :** సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ, మున్సిపల్, ఎలక్ట్రిసిటీ, హమాలి, ఆటో యూనియన్‌లతో కలిపి ఏడు కేంద్రాలలో ఎర్రజెండా ఎగురువేసి కార్మికులు ఐకమత్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సిహెచ్ ఓబయ్య, ప్రసాద్, విద్యుత్ కార్మికులు శ్రీహరి, సుధాకర్, అంగన్వాడి కార్యకర్తలు శ్రీలక్ష్మి, పాల్గొన్నారు.**పీలేరు:** కార్మికుల దినోత్స వాన్ని పురస్కరించుకుని స్థానిక పంచాయతీ మిట్టపై పంచాయతీ కార్మికులు, యుటిఎఫ్, ఉపాధ్యాయ సంఘ నాయకులు సంయుక్తంగా ఎర్ర జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామయ్య, యుటిఎఫ్ మాజీ నాయకులు జి. రాధాకృష్ణ, హమాలీలు పురుషోత్తం, నాగరాజ పాల్గొ న్నారు.ఆర్‌టిసి ఎస్‌డ బ్ల్యూఎఫ్ సంఘం ఆధ్వర్యం లోనూ ఎర్రజెండాను ఎగురవేసి కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్ర మంలో నాయకులు కేసిఎస్.రెడ్డి, బాబు, చంద్ర, సురేంద్ర పాల్గొన్నారు. **రైల్వేకోడూరు:** రైల్వే కోడూరులో ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో సిఐటియు జెండాను, సీనియర్ సిఐటియు కార్మిక నాయకులు సుబ్బరామయ్య జెండాను ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, పి.జాన్ ప్రసాద్, అంగన్వాడీ కార్మికులు, సహాయకులు, ప్రాజెక్టు కోశాధికారి, పద్మావతి, మండల నాయకులు, వెన్నెల, శిరీష, లీలావతి, జైకుమారి, సుజాత, హేమలత, ఉష, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, జిల్లా నాయకులు కనపర్తి కిరణ్, రమేషు, విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎం.సుబ్బరాయుడు, అంకయ్య, జోగినేని మనీ, రాజు, గ్రామ సేవకుల విఆర్ఎ సంఘం మండల కార్యదర్శి లక్ష్మీకర్, సుబ్రహ్మణ్యం, నాగరాజు, ఆని మేటర్ సంఘం, సిఐటియు మండల కార్యదర్శి, నగిరిపాటి, ఆనంద్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు,హరిప్రసాద్, మునిచంద్రరాజు, ఆటో యూని యన్ నాయకులు, చలపతి,

కార్మికులకు అండగా నిలిచే వారికే మద్దతు

- సిఐటియు జిల్లా కార్యదర్శి బెల్లం మనోహర్

జమ్మలమడుగు రూరల్ :కార్మికుల పక్షాన అండగా నిలిచే పార్టీలకే మద్దతు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బెల్లం మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం మేడే కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముందుగా మున్సిపల్ క్లస్టర్ పాయింట్ వద్ద, పాత బస్టాండ్ ఆటోస్టాండ్, తొలివేముల ఆటోస్టాండ్ వద్ద ఆయన సిఐటియు జెండాలను ఎగురవేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణం నుంచి స్టేట్ బ్యాంక్ మీదుగా గాంధీ విగ్రహం వరకు ఆటో ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం మే డే పురస్కరించుకొని బెల్లం మనోహర్ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్సులు నాగన్న, శేఖర్, కోశాధికారి శివ, చెన్నయ్య, బాలు, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు వినయ్, సిపిఎం పట్టణ కార్యదర్శి గోపాల్ దాస్ ఏసుదాసు, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, కమిటీ సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు కుమార్, ఆటో, మున్సిపల్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే డే స్ఫూర్తితో కార్మి కవర్గం ఐక్య పోరాటాలతో ముందుకు సాగాలని సిఐటియు నాయకులు గండి గురయ్య పిలుపునిచ్చారు. మఠం అయిదు రోడ్ల కూడలిలో సీనియర్ నాయకులు బోలా శ్రీరాములు ఎర్ర జెండాను ఆవిష్కరించారు. పలుచోట్ల జండాలను మే డే సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గండి గుర్రయ్య, బుడ్డేనబోయిన హరి, గండి సునీల్‌కుమార్ మాట్లా డారు. కార్యక్రమంలో మేరీ, గుర్రయ్య, బిగ్‌బాస్, వీర నారా యణ, చక్రవర్తి, సిహెచ్ గుర్రయ్య, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కలివేల రాజశేఖర్, ఉపాధ్యక్షులు రమేష్, అరవింద్, దేవకుమార్ పాల్గొన్నారు. **వేంపల్లె** :సమస్యల పరిష్కారారికి కార్మికులంతా ఐక్యంగా పోరాటం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. బుధవారం మే డే సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో కార్మిక జెండాను ఆయన ఎగుర వేశారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త అధ్యక్షుడు ఓబులేసు, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీ, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు దస్తగిరి పాల్గొన్నారు. **మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో.. కడప అర్బన్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే పురస్కరించుకుని నగర మున్సిపల్ కార్మిక సంఘాలు సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ప్రధానంగా పాత మున్సిపల్ ఆఫీసు నగర కమిటీ అధ్యక్షులు రవి జిల్లా కమిటీ సభ్యులు కంచుపాటి తిరుపాల్, డ్రైవర్ల కమిటీ అధ్యక్షులు వడ్లపల్లి శ్రీధర్ బాబు, కార్యదర్శి సుంకర కిరణ్, నగర కమిటీ సహాయ కార్యదర్శి ఇత్తడి ప్రకాష్, మహిళా కార్మికులు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ పాత మున్సిపల్ ఆఫీస్ లో నిర్వహించారు. చిన్న చౌక్ లో ఆదామ్ కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. చెమ్మొ మియాపేట లో కంచుపాటి తిరుపాల్ కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ కావించారు. అలంకానపల్లె, నాగరాజు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు, మహిళా కార్మికులు, లోడర్లు పాల్గొన్నారు. **జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కడప :** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు చేయడం జరిగింది. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై.విష్ణు ప్రితమ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు మధు రెడ్డి, కార్మిక నాయకులు హబీబుల్లా, అశోక్ రావు, యశ్వంతు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బాబు, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, మహిళా నాయకులు శ్యామలాదేవి, లావణ్య, నాగరత్న, రమాదేవి, లక్ష్మీదేవి, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు. **ప్రకృతినగర్‌లో..** సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీ ఆదేశాల మేరకు బుధవారం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే కడప నగరంలోని ప్రకృతి నగర్‌లో వీడే దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మేడే ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కడప డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, కార్మికులు పాల్గొన్నారు. **కలసపాడులో..** సిఐటియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. మొదట సిఐటియు కలసపాడు మండల మహిళా నాయకులు ఓబులాపురం విజయమ్మ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్, అవాజ్ కమిటీ సభ్య హుస్సేన్ పీరా, మండల హరితరాయిబారుల కమిటీ సభ్యులు వెంకటేష్, హైదరవల్లి, క్రాఫ్ట్ టీచర్ల యూనియన్ నాయకుడు గని, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. **బద్వేలు :** తమ హక్కుల సాధన కోసం ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, మున్సిపల్ నాయకులు శివకుమార్, హరి, శ్యామ్, జెఇసిడబ్ల్యుయు నాయకులు పిసి కొండయ్య ,హుస్సేన్, రఫీ అంగన్వాడీ నాయకురాలు సుభాషిణి హుసేనమ్మా, విజయమ్మ సుజాత హమాలీ నాయకులు ఒబయ్యా, జయరాములు,తిరుపతయ్య, బిల్డింగ్ నాయకులు రాజగోపాల్ బాలస్వామి సిఐటియు నాయకులు నాగార్జున అంజి, బొడ్డురవి శ్రామిక వ సుందరయ్య, జ్యోతిబసు నగర్, ఐలమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు. **గోపవరం :** బద్వేల్ నియోజకవర్గంలోని సి. కొత్తపల్లిలో మే డే కార్మిక దినోత్సవ వేడుకలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డి. వెంకటేష్ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రమణ, సుబ్బయ్య, దుర్గమ్మ, కుమార్, కార్మికులు పాల్గొన్నారు, **పుల్లంపేట :** మే డే పురస్కరించుకొని బుధవారం నాడు సిఐటియు నాయకులు శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో పుల్లంపేట మెయిన్ రోడ్డులో సిఐటియు జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు వనజ కుమారి, కళావతి, రాధా, చెంచులక్ష్మి , నాగ లత, రోజా, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొన్నారు.**విద్యుత్ కార్యాలయంలో :** విద్యుత్ డివిజన్ కార్యాలయం లో 138 మే డేసందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.చంద్రశేఖర్‌రెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.వి.రమణ, డిస్కమ్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యంరాజు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నగేష్‌గౌడ్, శ్రీనివాసులురెడ్డి, రెడ్డప్ప, యూనియన్ నాయకులు కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు. **చిట్వేలి :** స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో మ్యాక్సీ స్టాండ్ దగ్గర బస్టాండ్, ఆటో స్టాండ్‌లో అధ్యక్ష కార్యదర్శులు నాని, సుజాత సిఐటియు జెండాను ఆవిష్కరించారు. చిట్వేలి ఉప సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచ లయ్య, గ్రామ సేవకుల సంఘం డివిజన్ అధ్యక్షులు కొర ముట్ల సుధాకర్, మ్యాక్సీ స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు జిలకర సిద్ధా, బత్తినేని మల్లికార్జున, చిన్న,మనోహర్, సాదక్, రమణ, దుర్గయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మహిళా నాయ కులు, పగడాల సుధామణి పాల్గొన్నారు.**మైదుకూరు :** మే డేను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో మైదుకూరు ఉన్నత పాఠశాలల సముదాయం ముందు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహ అధ్యక్షులు వై.రవికుమార్, మండల నాయకులు వనమాల రాము, గంగులయ్య, రామ్ నాయక్, తిరుపాలయ్య, ఖాదర్ మోహిద్దీన్ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** మే డే కార్మికలోకానికి పండుగ లాంటిదని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. మే డే సందర్భంగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి విజయకుమార్, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, సునీత పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** పట్టణ పరిధిలో మే డే వేడుకలను సిఐటియు డివిజనల్ కార్యదర్శి గపూర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డ్రైవింగ్ స్కూల్‌లో సిఐటియు జెండా ఎగర వేసి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సుధ, పద్మ, కళావతి, రామం జనమ్మ, కిర ణ్మయి, రిబికా, శాంతి, స్వరూప, సుజాత, శివమ్మ, పద్మావతి పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** మే డే సందర్భంగా ఎర్రగుంట్ల నగర పంచాయతీలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, అంగన్వాడీ ప్రాజెక్టు నాయ కులు కుసుమ కుమారి, ఉమాదేవి, లక్ష్మీకళ, వనవతి, సుబ్బ లక్ష్మమ్మ, లవకుమారి, శివలీల, ఆయాలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మనోహర్



బి.మఠంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్మికులు



రైల్వేకోడూరులో జెండా ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు



పుల్లంపేటలో నినాదాలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు



ప్రొద్దుటూరు : మేడే ర్యాలీలో సిఐటియు నాయకులు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - ఖాజీపేట

తెలుగుదేశం పార్టీలోకి చేరికలు పెద్ద ఎత్తున ఊపందు కుంటున్నాయి. బుధవారం సుంకేసుల గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి శ్రీనివాసులరెడ్డి సతీమణి దుగ్గిరెడ్డి సరళ టిడిపిలో చేరారు. మైదుకూరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో చేరారు. కార్య క్రమంలో టిడిపి నాయకులు గోవింద్‌రెడ్డి, ఇండ్ల సుబ్బారెడ్డి, గంగవరం కిషోర్‌కుమార్‌రెడ్డి, ఏటూరు బొగ్గుల చంద్రఓబుల్‌రెడ్డి, కృష్ణచైతన్యరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, దుంపలగట్టు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో బిసి కాలనీకి చెందిన మదన్‌మోహన్‌రెడ్డి, సునీల్‌కుమార్, ప్రశాంత్, వాసు, దస్తగిరి, ఫయాజ్, శాంతి నాగరాజు వారి అనుచరవర్గం టిడిపిలో చేరారు. కార్యక్రమంలో డిటి మురళీమోహన్‌రెడ్డి, డిఆర్ మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో పుట్టా సుధాకర్‌యాదవ్

వైసిపిలోకి 70 కుటుంబాలు

ప్రజాశక్తి - మైదుకూరు



వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

రాష్ట్రంలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అనేక పథకాలతో సంక్షేమం, సంతోషం అందించిన జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, ఆయనను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మూడమాల, జేఆర్ రవీంద్రనగర్‌కు చెందిన 70 కుటుంబాలు మైదుకూరు ఉప మండలాధ్యక్షులు ఊటుకూరు రఘురామిరెడ్డి, నెట్లపల్లె రామాంజనేయులు, ఎంఎస్ఆర్ ఆధ్వర్యంలో టిడిపి నుంచి రఘురామిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. మే 13న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. మూడమాల గ్రామానికి చెందిన శ్రీరాములు, రఘురాం, జయరాజు, శ్రీనివాసులు, రామకృష్ణ, రామయ్య, నాగసుబ్బయ్య, రామనారాయణ, సుధాకర్, నాగరాజు, అంజి, నారాయణ, నవీన్, ఈశ్వర్, పోలయ్య, రవి తదితర 70 కుటుంబాల వారికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పార్టీ కండువాలను వేసి చేర్చుకున్నారు. కార్యక్రమంలో రైతు విభాగం అధ్యక్షులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నెట్లపల్లి శివరాం, వేణుగోపాల్ రెడ్డి, సుబ్బయ్య, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించి రాష్ట్రాన్ని కాపాడండి

ప్రజాశక్తి - వేంపల్లె

చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని కాపాడాలని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, ఎస్పీ జయరామిరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వేంపల్లెలోని పిరమిడ్ నగర్, శ్రీచైతన్య, ఉషాకిరణ్ పాఠశాల ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, రెడ్డి కిషోర్, వేమా నారాయణ, డివి సుబ్బారెడ్డి, మహమ్మద్ ఇనాయ తుల్లా, జయచంద్రారెడ్డి, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, జబిబుల్లా, ఆర్‌వి రమేష్, మహ బూబ్ షరీఫ్, అల్లాబకష్ పాల్గొన్నారు.

ప్రజలకు మంచి జరగాలంటే బాబు రావాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అన్ని వర్గాల వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే కూటమి గెలిపించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని పులివెందుల టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో కూటమి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గాలు తమ హక్కుల సాధనకు చేసిన అలుపెరుగని పోరాట ప్రతిఫలమే మే డే అని అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న బి.టెక్ రవి

టిడిపి శ్రేణుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పలు వార్డులలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ 29వ వార్డులో జింక రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా.. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, ఆయన సోదరుడు నంద్యాల రాఘవరెడ్డి వార్డు పరిధిలోని రామాలయం వీధి, బంగారయ్య కొట్టాల వీధుల్లో ప్రచారం చేశారు. మున్సిపల్ ఒకటో వార్డు బుడ్డాయిపల్లె, బొల్లవరంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా వరద కుటుంబ సభ్యులు మెట్టుపల్లి అనురాధ, నంద్యాల మీనా కోమల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోములవారిపల్లె పంచాయితీ పరిధిలోని పెన్నానగర్ 15, 16, 17వ వార్డుల్లో నంద్యాల గోవర్ధన్ రెడ్డి, నంద్యాల ప్రసాద్‌రెడ్డి, హనుమంతరెడ్డి ప్రచారం చేశారు. తాళ్లమాపురం పంచాయతీలో మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి భూపేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

సంక్షేమ ప్రదాతకు అండగా నిలుద్దాం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

నవరత్నాల నిర్మాత సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా ఉండి ఆశీర్వదిద్దామని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చందమామ డాబా సమీపంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్‌రెడ్డితో కలిసి ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొమ్మెర హరినాథ్, జేసిఎస్ కన్వీనర్లు కిషోర్, చంద్రమౌళి, సిద్దయ్య, సాకే నరేష్, బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్, జయ, రాజేష్ పాల్గొన్నారు.



హ్యాట్రిక్ వీరులు

ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమంటే ఆషామాషి పనికాదు. ప్రజల మనసెరిగి, వారికి సేవచేయడంలో సఫలీకృతమైతే తప్ప వరుస గెలుపులు సాధించలేరు. అలాంటి కోవలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, ఆర్.రాజగోపాల్‌రెడ్డి, పొన్నపురెడ్డి శివారెడ్డి, వరదరాజులరెడ్డి, ఆదినారాయణరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు ముందుంజలో ఉన్నారు. వీరు వరసుగా మూడు సార్లు ఎన్నికల్లో గెలిపి హ్యాట్రిక్ వీరులుగా నిలిచారు. సార్వత్రిక ఎన్నికల సందడి అంతా ఇంతా కాదు.. టిక్కెట్ తెచ్చుకునేది మొదలు విజయం సొంతం చేసుకునే అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు. సమర్థ నాయకత్వంతో ప్రజల మన్ననలు చూరగొనడమే కాదు.. అలవోకగా విజయం సొంతం చేసుకున్న వారూ ఉన్నారు. అదీ సాదాసీదా విజయాలు కాదండోయ్.. మంచి ఆధిక్యంతో వరుసగా మూడు పర్యాయాలు గెలిచిన వారే వీరంతా. వీరిలో ఒకరు నాలుగుసార్లు జయకేతనం ఎగురవేయగా.. ఇంకొకరు ఏకంగా ఆరుసార్లు విజయదుందుభి మోగించి ప్రజాక్షేత్రంలో మెరిశారు..హ్యాట్రిక్ వీరులుపై 'ప్రజాశక్తి ప్రత్యేక కథనం'

- ప్రజాశక్తి - కడప డెస్క్


- వరుస విజయాల ధీరులు
- తొమ్మిదోసారి ఎన్నికల బరిలో వరదరాజులరెడ్డి
- ఐదోసారి ఇద్దరు, నాలుగోసారి ఒకరు

కీ.శే.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి




1975లో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులయ్యారు. 1978 ఎన్నికల్లో తొలిసారిగా పులివెందుల నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏగా పోటీ చేసి విజయం సాధించారు. 1983, 1985 జరిగిన ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించారు. 1989, 1991, 1996, 1998లో కడప పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి వరుస విజయాలను అందుకున్నారు. 2003లో 1467 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారు. 12వ శాసనసభ ఎన్నికల్లో (2004లో) తిరిగి అసెంబ్లీకి పోటీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలను తెచ్చి పెట్టారు. 12వ శాసనసభకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2009లో 13వ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో మరోసారి అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని ముఖ్యమంత్రిగా రెండోసారి ఎన్నికయ్యారు. 2009 సెప్టెంబరు 2న హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందారు.

వరదరాజులరెడ్డి వరుసగా ఐదుసార్లు



ప్రొద్దుటూరు అనగానే నంద్యాల వరదరాజులరెడ్డి మాత్రమే గుర్తొస్తారు. ఆయన ఇప్పటికీ ఐదుసార్లు శాసనసభకు ఇక్కడి నుంచి ఎన్నికయ్యారు. 1985లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత 1989లో కాంగ్రెస్‌లోకి చేరి మళ్లీ గెలిచారు. 1994, 1999, 2004 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించారు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. అప్పటికే అక్కడ మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి ఉన్నారు. ఆయన చేతిలోనే 2009 ఎన్నికలో ఓడిపోయారు. తరువాత 2014లో వరదరాజులురెడ్డికి టిడిపి టిక్కెట్ దక్కింది. వైసిపి అభ్యర్థి రాచమల్లు ప్రసాదరెడ్డి చేతిలో 13 వేల ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. 2019లో టికెట్ దక్కలేదు. 2024 ఎన్నికల బరిలో ఆయన తన శిష్యుడు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిపై పోటీ చేస్తున్నారు.

ఐదోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీకాంత్‌రెడ్డి..




లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి తనయుడు శ్రీకాంత్‌రెడ్డి వైసిపి అధినేత జగన్‌కు అత్యంత సన్నిహితంగా మెలిగేవారు. అందుకే 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీకాంత్‌రెడ్డి జగన్ సూచనలతో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2012 ఉప ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014, 2019లో వైసిపి ఎమ్మెల్యేగానే సమీప ప్రత్యర్థి రెడ్డెప్పగారి రమేష్ కుమార్‌రెడ్డిపై గెలిచారు. జగన్‌కు ఎంతో నమ్మకస్తుడుగా ఉన్న శ్రీకాంత్‌రెడ్డి ఐదవ సారి వైసిపి అభ్యర్థిగా ఆయన ఇప్పటికే నియోజకవర్గంలో పర్యటిస్తూ గెలుపునకు సహకరించాలని నేతలను కోరుతున్నారు. ఈ నియోజకవర్గంలో వైఎస్ కుటుంబానికి కొంత ఆదరణ ఉండడం జగన్‌పై ఉన్న అభిమానం ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తుందని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. ప్రస్తుతం టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో శ్రీకాంత్‌రెడ్డి తలపడుతున్నారు.

కొరముట్ల శ్రీనివాసులు...




2009 ఎన్నికల్లో కొరముట్ల శ్రీనివాసులు కాంగ్రెస్ తరపున ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందారు. 2011లో కాంగ్రెస్ పార్టీకి, పదవికి రాజీనామా చేసిన కొరముట్ల శ్రీనివాసులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైసిపిలో చేరిపోయారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికలలో వైసిపి అభ్యర్థిగా బరిలో నిలిచిన కొరముట్ల శ్రీనివాసులు మరోసారి గెలుపొంది తన సత్తా చాటారు. 2014లో జరిగిన ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించాడు. ఇక్కడ ప్రజలు పార్టీల కన్నా అభ్యర్థుల గుణగణాలను పరిగణలోకి తీసుకొని ఓటర్లు తీర్పు ఇవ్వడం జరుగుతోంది. 1983లో ఎన్టీఆర్ అభిమానంతో తెలుగుదేశం పార్టీని ఆదరిస్తూ వస్తున్న ప్రజలు 2004 నుంచి కాంగ్రెస్, వైసిపి పార్టీలను ఆదరిస్తూ వస్తున్నారు. 2019లోనూ విజయం సాధించారు. 2024లోనూ ఐదో సారి పోటీలో ఉన్నారు.

పి.శివారెడ్డి, సి.ఆది నారాయణరెడ్డి..



1954లో ఆవిర్భవించిన జమ్మలమడుగు నియోజకవర్గంలో 1983, 1985, 1989 ఎన్నికల్లో కీ.శే. మంత్రి శివారెడ్డి విజయం సాధించారు. ఆదినారాయణరెడ్డి స్వస్థలం జమ్మలమడుగు నియోజకవర్గంలోని దేవగుడి. కాన్పూర్ విశ్వ విద్యాలయంలో ఎంఎస్సీపూర్తి చేసిన ఆయన పర్లపాడులోని డిగ్రీ కళాశాలలో కొంత కాలం రసాయనశాస్త్ర అధ్యాపకునిగా పనిచేశారు. 1993 నుంచి వై.ఎస్.రాజశేఖరరెడ్డి అనుచరుడిగా ఉన్న ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున 2004లో పోటీ చేసి విజయం సాధించారు. 2009లోనూ విజయబావుటా ఎగురవేశారు. 2014లో వైసిపి తరపున పోటీ చేసి విజయం సాధించి 2016లో జగన్మోహన్‌రెడ్డితో విభేదించి పార్టీ వీడారు. తెలుగుదేశం పార్టీలో చేరారు. 2024లో బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచారు.

కీ.శే.రెడ్డప్పగారి రాజగోపాల్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గం నుంచి మొదటిసారి పోటీ చేసి ఓటమి చవి చూశారు. తరువాత 1967, 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 1983,1985లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 1989 ఎన్నికల నాటికి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి గెలుపొందారు. 1994లో ఓటమి చెందారు. 1973 జనవరి15న పి.వి.నరసింహారావు మంత్రివర్గంలో రోడ్డు భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఆయన 18వ తేదీ వరకు మాత్రమే బాధ్యతలు నిర్వహించారు.

ఇంకా రాజంపేట మాజీ ఎంఎల్ఎ కొండూరు ప్రభావతమ్మ 1974, 1978, 1983 సంవత్సరాల్లో హ్యాట్రిక్ విజయం సాధించారు. కమ్యూనిస్టు నాయకులు ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి కడప ఎంపీగా 1962, 1967, 1971 సంవత్సరాల్లో వరుసగా ఎన్నికయ్యారు. రాజంపేట ఎంపీ పార్థసారధి 1967, 1971, 1977, 1980లలో ఎన్నికై విజయం సాధించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రిగా పనిచేశారు. రాజంపేట ఎంపీగా సాయిప్రతాప్ 1989, 1991,1996, 1998, 2004, 2009 సంవత్సరాల్లో ఎన్నికై యుపిఎ హయాంలో ఉక్కుశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు.


జమ్మలమడుగులో నువ్వా నేనా

అభివృద్ధి పేరుతో ఒకరు.. సంక్షేమం పేరుతో మరొకరు

కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థుల పోటాపోటీగా ప్రచారం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు అసెంబ్లీ బడిలో నువ్వా నేనా అనే రీతిలో పోటీ నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికల బరిలో వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి, బిజెపి తరపున మాజీ మంత్రి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా పేరున్న చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున పాముల బ్రహ్మానందరెడ్డి, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అభిమాని దన్నవాడ అల్లే నాగిరెడ్డి భార్య ప్రభావతి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మూలే సుధీర్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పేరు, సంక్షేమం, పథకాల అమలు వంటి అంశాలను ప్రజలలోకి తీసుకెళ్తూ ముందుకుపోతున్నారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి 2004 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన అభివృద్ధిని, డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉంటే అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించడంలో మునిగిపోయారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివ ృద్ధి, ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజి, కడప ఉక్కు పరిశ్రమ వంటి అంశాలతో ప్రజలలోకి వెళు తుంటే స్వతంత్ర అభ్యర్థి అల్లె ప్రభావతి వైసిపి, ఎన్‌డిఎ కూటములను విమర్శిస్తూ ప్రచారం పోటా పోటీగా చేస్తున్నారు.



నియోజకవర్గంలో మొత్తం ఆరు మండలాల ఉండగా అందులో కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల, పెద్దమోడియం, మైలవరం, జమ్మలమడుగు మండలాలతో పాటు ఎర్రగుంట్ల, జమ్మలమడుగు మున్సిపాలిటీలు ఉన్నాయి. 2024 జనవరి 26 వరకు ఉన్న ఓటర్లు 2,40,835 మంది ఉండగా అందులో మహిళ ఓటర్లు 1,23,751 కాగా, పురుషుల ఓటర్లు 1,17,067 థర్డ్ పర్సన్స్ 17 కలవు. మహిళల ఓట్లు నియోజకవర్గంలో అధికంగా ఉన్నాయి. రెండు మున్సిపాలిటీలలో నియోజ కవర్గంలోని ఓటర్లలో సగం ఓట్లు 121803 ఉన్నాయి. అటు మహిళ ఓట్లు, ఇటు మున్సిపాలిటీలలో ని ఓట్లే కీలకంగా మారనున్నాయి. కులాల వారిగా చూస్తే 78 వేల ఓట్లు ఎస్సిలవి, 38 వేల ఓట్లు ముస్లింలవి, 57 వేల ఓట్లు బిసిలవి, రెడ్లవి 40 వేలు, 25 వేలు వైశ్యులు, బ్రహ్మణులవి ఉన్నాయి. ఇందులో ఎస్‌సిల ఓట్లు, ముస్లింల ఓట్లు మొత్తం ఓట్లల్లో సగం ఉన్నాయి. వైసిపి, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మనుగడకు వీరి ఓట్లే ప్రాధాన్యత సంతరించుకుంది. మే 13న జమ్మలమడుగు ఓటర్లు ఎవరికీ పట్టం కట్టనున్నారో వేచి చూడాలి మరి.



మూలే సుధీర్‌రెడ్డి (వైసిపి)



సి.ఆదినారాయణరెడ్డి (బిజెపి)



పి.బ్రహ్మనందరెడ్డి (కాంగ్రెస్)



అల్లె ప్రభావతి (స్వతంత్ర)



ప్రచారం నిర్వహిస్తున్న కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాధవి

నగరాన్ని అధ్వానంలోకి నెట్టింది వైసిపినే

- కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాధవి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరాన్ని అధ్వాన పరిస్థితిలోకి నెట్టింది వైసిపినే అని, ప్రజలకు నీళ్లు ఇవ్వలేని స్థితికి స్థానిక పాలకులు చేరుకున్నారని కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాధవి, పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. 25వ డివిజన్ బండిబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలపై అర్ధరాత్రి తనకు ఫోన్ చేసినా స్పందిస్తానని చెప్పారు. ఒక్కసారి టిడిపికి అధికారం ఇస్తే, పరిశ్రమలు తీసుకువచ్చి మహిళలకు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దడమే తన ముఖ్య లక్ష్యం అన్నారు. అవగాహన రాహిత్యంతో జగన్ పాలన కొనసాగించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే, ఆ పార్టీ నేతలు ఐదేళ్లు దోచుకోవడం దాచు కోవడం తోనే పుణ్యకాలం ముగిసిపోయిందన్నారు. ఎన్నికల సమయంలో వారికి ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. నీటి కోసం ప్రజలు పడు తున్న ఇబ్బందులు వారికి పట్టవన్నారు. అధికారంలోకి వచ్చి రాగానే ప్రజావేదికను కూల్చారని, అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను కూలదోసిన వైసిపికి ఓట్లేస్తారా అని ప్రశ్నించారు. టిడిపికి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో దుర్గ ప్రసాద్, టింబర్ డిపో శ్రీను, చెన్నం శెట్టి మురళీ, కత్తి జనసేన నాయకులు తుంగ రమణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం

- కడప ఎంపీ అభ్యర్థి వైఎస్.అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప



ప్రచారం చేస్తున్న అవినాష్‌రెడ్డి, అంజాద్‌బాషా

పేదలకు మంచి సేవ చేసే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక వైసిపినే అని, మనం వేసే ఓటు ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని, భరోసా కల్పించేలా ఉండాలని కడప ఎంపీ అభ్యర్థి వైఎస్. అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాషా పేర్కొన్నారు. బుధవారం 44, 45వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యం లో కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమలుచేసిన నవరత్న పథకాలతో ప్రతీ ఇంటా వెలుగులు నిండుతాయన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుకలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు వంటి పథకాలతో పేదకుటుంబాల చదువుకు భరోసా కలిగింది అన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా కింద రైతన్నలకు ఏటా పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందుతోందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిని ఆదరించండి

ప్రజాశక్తి- గోపవరం

ప్రజా సంక్షేమాన్ని ఆకాక్షించే వైసిపిని ఆదరించాలని నియోకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బద్వేలు నియోజకవర్గం పరిధిలోని గోపవరం మండలం కొత్త రేకుల కుంటా, రుద్రపల్లెల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ముందుగా పుష్పగుచ్చాలు, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. గడపగడపకు వెళ్లి ఐదేళ్లలో వైసిపి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. బద్వేలు అసెంబ్లీ అభ్యర్థి దాసరి సుధాకు, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, కొండారెడ్డి, రెడ్డిపల్లె గోవిందరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పిన్నిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి, పల్లెం రవికుమార్‌రెడ్డి, పుల్లయ్య సుబ్బారెడ్డి, కలువాయి రమణారెడ్డి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నాగపట్నంలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - ఖాజీపేట

ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ వైసిపి నాయకులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వైసిపి మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డి కుటుంబ సభ్యులు సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మండల పరిధిలోని నాగపట్నం గ్రామంలో బుధవారం ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సోదరుడు శెట్టిపల్లె చంద్రశేఖర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వైసిపిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, కేసీ,కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సహకార సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, సర్పంచ్ గడ్డం రామకృష్ణ నాయుడు, ఎంపీటీసీ దొరగారి రాముడు, కూనవారిపల్లె సర్పంచ్ భూమన సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు : డిఎస్‌పి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తామని డిఎస్‌పి వినోద్‌కుమార్ తెలిపారు. ఈనెల 13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా బుధవారం పోలీసులు కవాతు నిర్వహించారు. పులివెందుల పూలంగళ్ల నుంచి పాత ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసుల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అందుకు పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా కల్పిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో సిఐలు శంకర్‌రెడ్డి, సురేష్, ఎస్ఐ అరుణ్‌రెడ్డి, పులివెందుల తాలూకా పోలీసులు పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - ముద్దనూరు

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ దస్తగిరి, ఎస్ఐ మైనుద్దీన్ అన్నారు. స్థానిక అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్‌లో సిఐ, ఎస్ఐ చెడు ప్రవర్తన కలిగిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అల్లర్లకు పాల్పడి గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు.

మురుగు నీటి సరఫరా

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని సర్వాయపల్లె రోడ్డు వేదవ్యాస స్కూల్ ప్రాంతంలో పైపుల్లో నురగతో కూడిన మురికినీరు సరఫరా అవుతోందని ప్రజలు పేర్కొంటున్నారు. నాలుగు రోజులుగా ఈ నీరు సరఫరా అవుతోందని అంటున్నారు. ప్రజలు స్థానిక వార్డు సచివాలయంలో రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితంలేదని వారు తెలిపారు. మునిసిపాలిటీ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పైపులైన్ దెబ్బ తిని మురుగు నీరు సరఫరా అవుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. సిబ్బంది మురుగు నీరు రావడానికి కారణాలు త్వరగా గుర్తించాలని సూచిస్తున్నారు. ఈ ప్రాంతానికి మున్సిపాలిటీ చెత్త తీసుకువెళ్లే ట్రాక్టరు కూడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కుళాయిలో వస్తున్న నురగతో కూడిన మురుగునీరు

ప్రతి ఒక్కరి అభ్యున్నతే జగన్ లక్ష్యం : భారతి

ప్రజాశక్తి - సింహాద్రిపురం



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ భారతి

ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఒక్కరి అభ్యున్నతే సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆయన సతీమణి వైఎస్ భారతి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రావులకులను గ్రామంలో వైసిపి మండల ఎన్నికల ఇన్‌ఛార్జి వీరశివారెడ్డి, మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీ అవినాష్‌రెడ్డి సతీమణి సమత, నాయకులు బ్రహ్మానంద రెడ్డి, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

విశ్వసనీయత లేని కూటమి మేనిఫెస్టో

- ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కూటమి సభ్యులైన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ విడుదల చేసిన మేనిఫెస్టోకు ఎలాంటి విశ్వశనీయత లేదని ఎమ్మెల్యే అభ్యర్థి శివప్రసాదరెడ్డి అన్నారు. వైపిపి నాయకుడు పోరెడ్డి నరసింహారెడ్డి ఇంట్లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, బిజెపి నాయకుడు సిద్ధార్థ్‌నాథ్ మేనిఫెస్టో విడుదల చేస్తారని ప్రకటించినప్పటికీ.. తీరా ప్రకటించే సమయానికి బిజెపి నాయకుడి చేతిలో మేనిఫెస్టో లేదన్నారు. దీనికి విశ్వశనీయత లేకపోవడం వల్ల విడుదల చేసే కార్యక్రమం పవన్‌కళ్యాణ్, సిద్ధార్థ్‌నాథ్ కేవలం మూగిసైగలతో ముగించేశారన్నారు. అమలుకు అసాధ్యమైన ఈ మేనిఫెస్టోను కేవలం పదవీకాంక్షతోనే విడుదల చేశారన్నారు.

అభివృద్ధి కోసం టిడిపిని ఆదరించండి

రామాపురం : రాష్ట్రాభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్‌రెడ్డి పేర్కొన్నారు. నల్లగుట్టపల్లె పంచాయతీ కస్పా, కొత్తపల్లె, రాచపల్లి పంచాయతీ బీదవాండ్లపల్లి లో బుధవారం మాజీ లక్కిరెడ్డిపల్లి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మద్దిలేవుల రమేష్ రెడ్డితో కలుసుకొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మద్దిలేవుల రమేష్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, చిలేకాంపల్లె శివారెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రాజంపేట అర్బన్ : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాజంపేట మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్డులో గల ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బుధవారం చల్లని మంచినీటి చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని పాదచారులకు, వాహనచోదకులకు, భక్తులకు అందుబాటులో ఉండే విధంగా ఈ మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు లయన్ అబ్దుల్లా, సామాజిక సేవకుడు తుంగా వెంకటరమణారెడ్డి, నందకిషోర్ గౌడ్, వేణుగోపాల్ నాయుడు, యూపీ రాయుడు, పిసి నరసింహ మూర్తి, గంగనపల్లి వెంకటరమణ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

Format C-1
(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25thSeptember, 2018,of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011

(Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and Address of candidate : **Mallela Pavan Kumar Reddy, S/o. S/o Sri. M. Nagi Reddy**, R/o. **1-70-1, Yelakapalli, Nariganipalle Panchayathi, Chembkur post, Ramasamudram Mandal, Annamayya District, Andhra Pradesh- 517417.**

Name of the Political Party : **Indian National Congress**

Name of the Election : Andhra Pradesh Legislative Assembly Elections 2024

Name of the Constituency : 164, Madanapalle Assembly Constituency

I,**Mallela Pavan Kumar Reddy, S/o. Sri.M.Nagi Reddy** (name of candidate),a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

S.No.	(A) Pending Criminal cases			
	Name of Court	Case No and Dated	Status of Case(s)	Section (s) of acts concerned and brief description of offence(s)
1	JFCM Court, Punganur	Crime NO.484/ 2021 of Punganur P.S., Dated: 26-12-2021	Under Investigation and Charge sheet not yet filed	Under section 427, 435 of IPC. Caused mischief and causing damage by fire with intent to cause damage to agricultural produce.

(B) Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of Order(s)	Description of Offence(s)& Punishment imposed	Meximum Punishment Imposed
1	Not applicable since there was no conviction or pendency of any cases in any court taking cognizance of crimes	Not Appicable	Not Appicable

Sd/- Mallela Pavan Kumar Reddy, 164, Madanapalle Assembly Constituency

Format C-1
(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011

(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **KALYAN AFZAL ALI KHAN TUMMAN,** SON OF HYDER KHAN TUMMAN, Aged 62 Years, resident of Door No. C-13-157, J.E Street, Kadapa-516001.

Name of the Political Party : **Indian National Congress**

Name of the Election : **ASSEMBLY GENERAL ELECTIONS ANDHRA PRADESH-2024**

Name of the Constituency : **126-Kadapa Assembly Constituency**

I **KALYAN AFZAL ALI KHAN TUMMAN** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

S.No.	Pending Criminal cases			
	Name of Court	Case No and Dated	Status of Case(s)	Section (s) of acts concerned and brief description of offence(s)
1	I Addl. J.F.C.M, Kadapa	FIR No.157/ 2016. dt: 03/ 12/2016 II Town Police Station, Kadapa. C.C.No.241/ 2018 Dt:28/03/ 2018	Charges Framed on 07-06-2018	U/S 448,427,506 IPC. On 02.12.2016 at about 7:30 p.m. while the complainant was in petrol bunk along with watch man the accused Afzal Khan came with JCB and started demolishing petrol and diesel pumps and office room. Even when the complainant informed that there is a lease period and he will vacate the same, but the accused not heed the words threatened he will kill complainant.
2	Assistant sessions judge, Kadapa.	FIR.No.50 / 2010. dt: 13/ 05/2010 II Town Police Station, Kadapa. S.C. No.110/ 2014. Dt: 28/04/ 2014	Charges Framed on 27-02-2024	U/S 147,148, 427,307,506 r/w 149 IPC T.K Afzal Khan (A1) along with 5 others came to complainant house on 13-5-2010 at about 10:30 AM armed with iron rods and tried to demolished the house then complainant requested that his wife and childrens are in the house and further request to wait that he will took on the house holder articles and vacate the house but the accused put deaf ear and saying that today we will demolish the house and took the possession and demolish the slab and demolished my house hold articles, cards and beat complainant and warned if you wont vacate the house we will kill you that the complainant his family members left the house.
3.	-NIL-	-NIL-	-NIL-	-NIL-

(B) Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of Order(s)	Description of Offence(s)& Punishment imposed	Meximum Punishment Imposed
1	Not Appicable	Not Appicable	Not Appicable
2	Not Appicable	Not Appicable	Not Appicable
3	Not Appicable	Not Appicable	Not Appicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- KALYAN AFZAL ALI KHAN TUMMAN

పులివెందులలో జగన్ ఓడిపోవడం ఖాయం

ప్రజాశక్తి - వేంపల్లె

మే 13న జరిగే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓడిపోవడం ఖాయమని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతలమడుగుపల్లె, వేంపల్లెలోని పలు ప్రాంతాల్లో తులసిరెడ్డి, వివేకానంద రెడ్డి అల్లుడు రాజశేఖర్ రెడ్డి, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధృవకుమార్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ తన సొంత నియోజకవర్గ ప్రజలకు దూరమైనట్లు చెప్పారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూడా నియోజకవర్గ ప్రజలకు దర్శనం లభించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రకటించిన వ్యవసాయ రుణాలు మాఫీ, మహాలక్ష్మి పథకాలతో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు చెప్పారు. కడప ఎంపీగా పోటీ చేస్తున్న షర్మిల, పులివెందుల అసెంబ్లీకి పోటీ చేస్తున్న ధృవకుమార్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, బాలం సుబ్బరాయుడు, రాజా, సుబ్రమణ్యం, వినయ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రియల్టర్‌పై హత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లెలో రియల్టర్ శ్రీనివాసులురెడ్డిపై తన సొంత సోదరుడే కొడవలి, కత్తులతో పట్టపగలే నరికి హత్యాయత్నానికి పాల్పడిన పట్టణంలో కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి బాదితుని కుటుంబీకులు కథనం.. స్థానిక పిటిఎం రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉంటున్న రియల్టర్ శ్రీనివాసులురెడ్డికి సొంత అన్న, ప్రత్యర్థి అయిన రమణారెడ్డి, అయన కొడుకు మనోజ్ కుమార్‌రెడ్డి లకు ఇంటి విషయమై ఘర్షణ ఉండేదని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఇంటి ముందు నిలబడి ఉన్న శ్రీనివాసులు రెడ్డిపై రమణా రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డిలు ఇద్దరూ ఒక్కసారిగా కత్తులు, కొడవళ్ళతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. కుప్ప కూలిన శ్రీనివాసులురెడ్డిని స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వేలూరు సీఎంసికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై టూటౌన్ పోలీసులు కేసు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడతామని తెలిపారు.

బ్రాహ్మణులకు ప్రాధాన్యతనివ్వడం హర్షణీయం

ప్రజాశక్తి - వేంపల్లె :టిడిపి మేనిఫెస్టోలో బ్రాహ్మ ణులకు ప్రాధాన్యతనివ్వడం హర్షణీయమని బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌రావు తెలిపారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్‌తోపాటు వారు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తానని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఆదాయం తక్కువగల దేవాలయాల్లో పని చేసే అర్చ కులకు గౌరవ వేతనం రూ.10 వేలు ఇస్తానని చెప్పడం అభినందనీయమన్నారు. పేద బ్రాహ్మ ణులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబుకు, పవన్‌కల్యాణ్‌కు ప్రసాదరావు కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ మధుసూదనరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



కేక్ కట్ చేస్తున్న మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు :మండల నాయకులు, సామాజిక సేవా కార్యకర్త డాక్టర్ కటికరెడ్డి మధుసూదన రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం ఆయన కుమారుడు కటికరెడ్డి గుణవంతరెడ్డి, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధుసూసుదనరెడ్డి నివాసం వద్ద ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేశారు. పలువురు ప్రముఖులు, నాయ కులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం: మండలంలోని అంకాలమ్మ గూడూరులో గురువారం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలో వెలిసిన శ్రీ అంకాలమ్మ అమ్మవారు తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పందెంలో గెలుపొందిన ఎడ్ల యజమానులకు మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండవ బహుమతిగా రూ.80 వేలు, మూడవ బహుమతిగా రూ.60 వేలు ఇవ్వనున్నట్లు వివరించారు.

నేడు ప్రత్యేక అలంకరణలో అమ్మవారు..

అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా అంకాలమ్మ దేవత ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు చేయనున్నారు. ప్రత్యేక ఆకర్షణగా సిరి బండి, కుంకుమ బండిని ప్రత్యేక అలంకరణలో తయారు చేసి ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయ వంతం చేయాలని వారు కోరారు.

ప్రజల ఆస్తులకు రక్షణ కరువు : టిడిపి

కడప అర్బన్ : వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు పేర్కొన్నారు. బుధవారం కడప ఎర్రముక్కపల్లిలోని తన స్వగృహంలో డివిజన్‌ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, బాబుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లు తానే ముఖ్యమంత్రిని అని అహంభావపూరితంగా మాట్లాడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్ నాశనం చేశారని పేర్కొన్నారు. ప్రజలు అన్ని రకాల ఆలోచించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును చేయాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి కడప అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి నగరం ప్రజల విశ్వాసాన్ని గౌరవించే నాయకులన్నారు.



కెవికెను పరిశీలిస్తున్న పాలక మండలి సభ్యులు

భూసార ప్రాముఖ్యతను రైతులకు తెలపాలి

ప్రజాశక్తి-కలికిరి

భూసార ప్రాముఖ్యతను రైతులకు తెలిపాలని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ డి.కోదండరామిరెడ్డి, డాక్టర్ సి.రమణ లు పేర్కొన్నారు. బుధవారం కలికిరి కృషి విజ్ఞాన కేంద్రాన్ని వారు సందర్శించారు. కెవికె సమన్వయకర్త డాక్టర్ జిఎస్. పాండురంగా, శాస్త్రవేత్తలతో కలిసి కెవికెలోని ప్రదర్శన క్షేత్రాలైనటువంటి సమగ్ర కోళ్లు, గొర్రెల పెంపకం, వర్మీ కంపోస్టు, నర్సరీలో పెంచుతున్న టువంటి మామిడి అంటు మొక్కలు, చీని మొక్కలు, అజోల్లా పెంపకం, సమాచార కేంద్రాన్ని, అద్దె పరికరాల భవనాన్ని, భూసార పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. భూసార పరీక్షకు ఇది సరైన సమయం కాబట్టి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి భూసార పరీక్ష ప్రాముఖ్యతను రైతులకు తెలపాలని సూచించారు. రైతుల అభ్యర్థన మేరకు టమోటో, మిరప నారును కెవికె సూచించిన ధరకు పెంచి ఇవ్వాలని సూచించారు. ఈ వేసవిలో తొలకరి చినుకులు పడిన వెంటనే లోతు దుక్కులు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కెవికె సమన్వయకర్త డాక్టర్ జి.ఎస్.పాండురంగ, శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

రాయచోటి : ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కోసం రూపొం దించిన పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ కోసం పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదవ తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎంప్లా యిమెంట్ పోర్టల్ https://www.employment.ap.gov.in లో ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, మెయిల్ ఐడి ద్వారా లాగిన్ అయ్యి పూర్తి వివరాలను మీ ఇంటి నుంచి మీ మొబైల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న నిరుద్యోగులకు మీ మెయిల్ ద్వారా జాబ్ మేళా వివరాలు, ఉద్యోగ అవకాశాలు తెలుసుకోవచ్చునన్నారు. 2023-24 విద్యా సంవ త్సరం నుంచి పది, ఇంటర్, డిగ్రీ, ఉత్తీర్ణులైన వారు ఆన్లైన్ ఎంప్లా యిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకో వచ్చునన్నారు.

భాషా నైపుణ్యాలు ఉపాధికి సోపానాలు

ప్రజాశక్తి-రాయచోటి

భాషా నైపుణ్యలే ఉపాధికి సోపానాలని రామ చంద్రరెడ్డి అన్నారు. బుధవారం విజ్ఞాన హైస్కూల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి వినోద కార్యక్రమం మూడవరోజు రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానాధార ప్రపంచంలో విషయ పరిజ్ఞానం, చక్కటి భావవ్యక్తీకరణము, బృందంతో కలిసి పనిచేసే మనస్తత్వం వంటివి ఉద్యోగార్తులకు వాంఛనీయమైన గుణాలు అన్నారు. ఇవి చక్కటి భాషా నైపుణ్యాల వల్లే సాధ్యమవుతాయని, పాఠశాల స్థాయి నుంచి భాష నైపుణ్యాలు అలవర్చుకోవడం వల్ల విద్యార్థులు అంత ర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటారని తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి వినోదం ఆధ్వర్యంలో తెలుగుభాష వర్ణమాల, వ్యాకరణాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం చేతిరాత నిపు ణులు రెడ్డన్న మాట్లాడుతూ మంచి చేతిరాత నేర్చుకోవడం వల్ల పరీక్షలలో ఎక్కువ మార్కుల పొందవచ్చని తెలిపారు. మంచి చేతిరాతకు ప్రాథమిక స్థాయిలోనే పునాదులు పడాలని, మంచి చేతిరాతను అలవర్చుకోవడానికి కొన్ని మెలకువలు ఆయన పిల్లలకు బోధించారు. కార్యక్రమంలో జెవివి సభ్యులు రామయ్య, రాజశేఖర్, రామచంద్రారెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.



బోధిస్తున్న రామచంద్రారెడ్డి

ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వర్తించాలి

అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



అధికారులకు సూచనలు ఇస్తున్న అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-రాయచోటి

ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ నోడల్ అధికారులకు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే13వ తేదీ జరిగే సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించి నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసి పోలింగ్ సరళి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వివరాలు ఓటర్ల సంఖ్య తదితర సమాచారం ఎన్నిక అబ్జర్వర్లకు ఇవ్వాలన్నారు. ఈ ఎన్నికలలో ఎటువంటి సమస్యలు తలెత్తిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని అన్నారు.ముఖ్యంగా కో-ఆర్డినేషన్ సెక్షన్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్ చాలా అలర్ట్‌గా ఉండాలి అన్నారు. జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వాలని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వెంటనే వారికి అందజేయాలని సూచించారు. హోమ్ ఓటింగ్ కార్యక్రమంలో ఎటువంటి సమ స్యలు లేకుండా కేటాయించిన అధికారులు బాధ్యతతో పనిచే యాలన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూముల దగ్గర విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇవిఎంలు తరలించే వాహనాలకు జిపిఎస్ సిస్టం తప్పకుండా ఉండేటట్లు చూడాలన్నారు. ఈనెల11న సాయంత్రం 6 గంటల నుంచి ఎన్నికల ప్రచారం ముగుస్తుందని,తర్వాత ఎటువంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకొని ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్టు వద్ద సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహించి ప్రతి వాహన్నాని క్షుణంగా పరిశీలించాలన్నారు. వాహనాలు తనిఖీ చేసే సమ యంలో తప్పని సరిగా వీడియో కవరేజ్ చేసి డబ్బు, మద్యం ఇతర ఆర్టికల్స్ సీజ్ చేసిన తరువాత వాటిని సంబందిత పోలీస్ స్టేషన్‌లో అందజేసి, వాహన దారులకు రసీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనా రాయణ, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

'మిట్స్'లో జాతీయ స్థాయి సింపోజియం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాధాకృష్ణన్

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్ళు సమీపంలో గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగము వారు జాతీయస్థాయి సాంకేతిక సింపోజియం 'మేకొనన్స్ - 2024' ను ఘనంగా జరుపుకున్నారని ప్రిన్సిపల్ డాక్టర్. యువరాజ్ తెలిపారు. ముఖ్యఅతిథిగా బెంగుళూరుకు చెందిన ఫెంవిక్ డైరెక్టర్ వి.రాధాకృష్ణన్ పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానికల్ ఇంజినీరింగ్ ఎవర్ గ్రీన్ అని, కోర్ జాబ్స్ చేసే వారికి భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ రంగంలో అప్పుడప్పుడు ఒడుదుడుకులు ఉన్నా కూడా మెకానికల్ ఇంజినీర్ గుర్తింపు చాల ఉంటుందని అన్నారు. యంత్రాలు, వాహనాలు, వాటి పరికరాలు, భాగాల రూపకల్పన, నిర్మాణం, వినియోగానికి సంబంధించిన అధ్యయనమని అన్నారు. ఎయిర్ కండీషనర్ నుంచి రిఫ్రిజిరేటర్ వరకు, కారు నుంచి విమానం వరకు ఆటోమొబైల్ అన్ని విడిభాగాల తయారీలో మెకానికల్ ఇంజినీర్ స్థానం ఎంతో ఉందని అన్నారు. ప్రస్తుతం జాబ్ మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులకు ఉద్యోగా వకాశాలు లభిస్తున్నాయని, ఇండస్ట్రీ అవసరాలకు తగినట్లుగా తాజా నైపుణ్యాలను సొంతం చేసుకోవడమేనని అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 3డి ప్రింటింగ్, డ్రోన్ టెక్నాలజీ, ఇవి ఆపరేటేడ్ వెహికల్స్ తదితర రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ జాతీయస్థాయి సాంకేతిక సింపోజియంకు దేశ నలుమూలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు, టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్, క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, ఆటో క్యాడ్ డ్రాయింగ్, ఈవెంట్‌లలో పాల్గొనడానికి వచ్చారని అన్నారు. విభాగాధిపతి డాక్టర్ ఎస్ భాస్క రన్, కన్వీనర్ డి.అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చడానికి ప్రోత్సహించి కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లకు కృతజ్ఞులు తెలిపారు.

హక్కులపై అవగాహన ముఖ్యం

-న్యాయమూర్తి ఉమర్ ఫరూఖ్

ప్రజాశక్తి-తంబళ్లపల్లి



మాట్లాడుతున్న న్యాయమూర్తి ఉమర్‌ఫరూఖ్

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ముఖ్య మని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, స్థానిక న్యాయ మూర్తి ఉమర్ ఫరూక్ తెలిపారు. బుధ వారం స్థానిక టిఎన్ వెంకటసుబ్బారెడ్డి మెమోరి యల్ ప్రభుత్వ ఐటిఐలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులపై అవగాహన ఉన్నప్పుడే హక్కులను సాధిం చుకోగలరని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు కూడా తమ హక్కులపై అవగాహన పెంచుకొని హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, గురుప్రసాద్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

అభివృద్ధి శూన్యం :'నల్లారి'

ప్రజాశక్తి-పీలేరు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని పీలేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జాండ్ల, తలుపుల, మేళ్లచెరువు పంచాయతీల్లో చేపట్టిన బాబుష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గాన్ని వైసిపి నాయకులు భూ కబ్జాలు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాల అడ్డాగా మార్చారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అభివృద్ధి పడకేసిందని విమర్శించారు. పదేళ్ల క్రితం నల్లారి కుటుంబం చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా చేసిందేమీ లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వస్తారే తప్ప గ్రామాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు పట్టించుకోరని ఆరోపించారు. గ్రామాల్లో ప్రజలు ఇప్పటికైనా మేల్కొని మద్యం, రంగురంగుల చీరలు, డబ్బుకు ఆశ పడితే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులు ఘోరంగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అవినీతి లేని పాలన కోసం టిడిపికి అండగా నిలిచి గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత :'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సమాజంలో అన్ని వర్గాల వారికి అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేస్తూ అద్భు తంగా ఉమ్మడి మేనిఫెస్టో రూపొందిందని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. బుధ వారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ అన్ని రంగాలలో వెనుకబడిన, అప్పుల పాలైన రాష్ట్రాన్ని గడ్డెక్కిస్తూ పేద ప్రజలను ధనికులుగా చేసే విధంగా ఉమ్మడి మేనిఫెస్టో ఉందన్నారు. 2019 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మోసపోయి చేసినటువంటి ఒక చిన్న తప్పిదం వల్ల ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనటువంటి ఒక జాతి ఏదైనా ఉందంటే అది మన తెలుగుజాతేనని అన్నారు. తెలుగు ప్రజలు అమెరికా లాంటి ప్రపంచ దిగ్గ జాలైనటువంటి ఐటి కంపెనీల భవిష్యత్తును నిర్ణయించేటువంటి స్థాయిలలో దేశ విదే శాలలో మంచి గుర్తింపు పొందారని అన్నారు. రాష్ట్రాన్ని సమర్థవంతంగా అభివృద్ధి పథంలో నడిపించగలిగే ఒకే ఒక్క వ్యక్తి చంద్రబాబేనని ప్రజలు విశ్వసించారని అన్నారు. కార్యక్ర మంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మైనార్టీ నాయకులు ముస్తాక్ హుస్సేన్, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయు డు, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

'అన్నమాచార్య' అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య ఇంజినీరింగ్ కళా శాలలో సిఎస్ఇ విభాగంలో అధ్యాప కురా లిగా పనిచేస్తున్న దరూరు సారికకు మొనాడ్ యూనివర్సిటీ, ఉత్తరప్రదేశ్ వారిచే పిహెచ్‌డి ప్రదానం చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ ఎస్ఎంవి.నారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'లోడ్ బ్యాలెన్స్ యూ జింగ్ సోర్స్ ఆప్టిమైజేషన్ ఫర్ ఫర్ఫా మెన్స్ ఇంప్రూమెంట్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ ఎన్వి రాన్మెంట్' అనే అంశంపై పరిశో ధన చేసి నందుకు డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగిం దని చెప్పారు. డాక్టర్ అమిత్ సింగాల్, సిఎస్ఇ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో పిహెచ్‌డి ప్రదానం చేశారని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగి రెడ్డి, చైర్మన్ డాక్టర్ సి.రామచంద్రారెడ్డి, వైస్‌చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అభిషేక్‌రెడ్డి, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుబ్బారావు, అధ్యాపక బృందం దరూరు సారికను అభినందించారు.

బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-కలికిరి

బిఎస్ఎన్ఎల్ 4జి సేవలను మద్దెల చెరువులో సిఐపి సిఆర్‌పిఎఫ్ డిఐజి అనుపశర్మ ప్రారంభించారు. ఇది భారత ప్రభుత్వ 4జి సాటిలైట్ ప్రొజెక్టర్‌తో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎపి సర్కిల్ సిజి ఎంటి ఎం.శేషాచలం మాట్లాడుతూ విని యోగ దారులు మెరుగైన 4జి సేవలు గ్రామీణ ప్రాంతాలకు కూడా అందుబాటులోకి వచ్చా యని తెలిపారు. కార్యక్రమంలో జల్లి అమ రేంద్రరెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.